బ్యాంక్ ఆఫ్ బరోడా

ఎఎస్ రావు నగర్ శాఖ, శ్రీనివాస ఎస్టేట్, గ్రౌండ్ ఫ్లోర్, ఇం.నెం. 1-7-43/సి/171, పరివార్ దాబా దగ్గర, రాధిక థియేటర్ క్రాస్ రోడ్, హైదరాబాద్-500062, ఇమెయిల్: ASRAON@bankofbaroda.com

డిమాండ్ నోటీసు

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (2) కింద

దిగువ వివరించబడిన రుణగ్రహీత/హామీదారులు అయిన మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేట్ చేస్తూ వివిధ అసెట్లపై ఆర్థిక సహకారం ద్వారా ఆయా సమయాలలో వివిధ రుణ సదుపాయాలను బ్యాంక్ మీకు మంజూరు చేయ్యడం జరిగింది. బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేట్ చేస్తూ టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయడం/ ఫర్నీచర్, స్టాక్స్, ఎక్విప్‌మెంట్స్ మొదలగునవి తనఖా ద్వారా మీ ద్వారా తనఖా పెట్టబడిన/ చార్జ్ చేయబడిన ఆస్తి(లు) వివరాలు దిగువ ఇవ్వబడినవి. బ్యాంక్‌కు బకాయిపడ్డ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో మీరు విఫలం కావడం చేత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా జారీచెయ్యబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడం జరిగింది. బ్యాంకు బకాయిని చెల్లించవలసిందిగా కోరుతూ మీకు మరియు హామీదారులకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపబడిన డిమాండ్ నోటీస్ పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా తిరిగి వచ్చినది, అందువల్ల ఈ నోటీస్ జారీచేయబడినది.

రుణగ్రహీత పేరు: 1) M/s. SV స్నాఫోల్డింగ్, ప్లాట్ నెం.123/బి, ఫేజ్-III, చర్లపల్లి, హైదరాబాద్-500051, **2) శ్రీమతి కె.అరుణ భర్త కె.శ్రీనివాస రావు (యజమాని),** ఇం.నెం.4-7-15/28/3, రాఘవేంద్ర నగర్, నాచారం, హైదరాబాద్-500076. **3) కె.శ్రీనివాస రావు (హామీదారు),** ఇం.నెం.4-7-15/28/3, రాఘవేంద్ర నగర్, నాచారం, హైదరాబాద్-500076. **డిమాండ్ నోటీస్ తేది: 28.05.2025**

NPA తేది: 18.05.2025. బకాయి మొత్తం: రూ. 48,26,134.89/- (నలభై ఎనిమిది వేల ఇరవై ఆరు వేల ఒక వంద ముప్పై నాలుగు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) + ఏవేని చెల్లించినవి తగ్గించి 29.05.2025 నుండి వడ్డీ మరియు ఖర్చులు.

సెక్యూరిటీల పూర్తి వివరణతో సెక్యూరిటీ అగ్రిమెంట్: ఆస్తి-1: ఎస్ఆర్ఒ ఉప్పల్, హైదరాబాద్ పరిధిలో, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మేడిపల్లి గ్రామం వద్ద గల, 267 చ.గజాలు లేదా 223.21 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.లు 81 మరియు 82లో ప్లాట్ నెం.149 యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.148, **దక్షిణం:** ప్లాట్ నెం.150, **తూర్పు:** ప్లాట్ నెం.136, **పడమర:** 40'వెడల్పు రోడ్.

ఆస్తి-2: ఎస్ఆర్ఒ ఉప్పల్, హైదరాబాద్ పరిధిలో, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, GHMC పరిధిలో, నాచారం, రాఘవేంద్ర నగర్, బ్లాక్ నెం.7 వద్ద గల, 111.11 చ.గజాలు లేదా 92.88 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.లు 148, 149, 151 మరియు 152లో ప్లాట్ నెం.28/1 యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** 20'వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం.29పార్ట్, **తూర్పు:** ప్లాట్ నెం.28/2 & 28/3, **పడమర:** ప్లాట్ నెం.10.

ఒకవేళ పైన వివరించబడిన రుణగ్రహీతలు/హామీదార్లు అయిన మీరు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నిబంధనల నందు పైన వివరించబడిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలతో మీ ద్వారా బకాయిపడ్డ పైన వివరించబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనచో SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద వివరించబడిన ఏవేని లేదా అన్ని హక్కుల్ని మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించబడు ప్రావిజన్లను బ్యాంక్ వినియోగించుకోవడం జరుగుతుంది. చట్టం యొక్క ఏవేని ఇతర ఏర్పాట్ల క్రింద అవసరమని భావించిన ఇతర చర్యల్ని లేదా చట్టపరమైన చర్యల్ని చేపట్టుటకు బ్యాంక్‌కు గల హక్కుకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

తేది: 02.06.2025, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

THE EENADU CO-OPERATIVE URBAN BANK LTD.

2-57/4/EBANK, 1st Floor, A.K.Plaza, Chandanagar, Serilingampally, Hyderabad, Ranga Reddy District - 500 050

www.eenadubankltd.com Mail: ecub@eenadubankltd.com Ph.No.040-23031824/25

NOTICE

Notice is hereby given that the 1st General Body Meeting of the Members of **The Eenadu Co-operative Urban Bank Ltd.** for the year **2025-26,** will be held on Wednesday, the 18th June 2025 at 5.30 p.m. at Hotel Kinara Grand, Deepthisri Nagar, Madinaguda, Hyderabad-500 049 to transact the following Business.

Agenda

Item I : To consider and approve the Statement of Accounts including Balance Sheet as on 31/03/2025. Profit and Loss Account for the year ending 31st march 2025 along with Annual Report of the Board of Directors and Audit Report of the Statutory Auditors.

Item II : To appropriate Profits of the Bank for the Financial year 2024-25 and declare dividend.

Item III: To review the attendance of Committee Members.

Item IV: To review the membership of the Bank.

Item V : To approve admission of new members, allotment of additional Shares transfer of Shares, adjustment of Share Capital to loan accounts, refund of Share Capital to nominees or otherwise.

Item VI: To review Investment of Funds.

Item VII: To review all overdue loans and defaulters and ratify concessions given to the defaulters for settlement of loan accounts.

Item VIII: To approve the transfer of unclaimed dividend for the Financial year 2021-22 declared but not claimed by members to Reserve Fund as per the provisions of Bye Law No.44 (v).

Item IX: To approve Staff Service Regulations as amended.

Any other subject with the permission of the Chair.

BY ORDER OF BOARD OF DIRECTORS

Sd/- Managing Director

Place: HYDERABAD
DATE: 31/05/2025

1) Members are requested to furnish their ID Card or Membership Number.
2) As per Bye law 44(iv) any dividend remaining un drawn for 3 years and having been declared shall be forfeited and carried to the Reserve Fund.
3) Members having specific questions may furnish in writing 3 days before General Body Meeting date.
4) Members are requested to kindly update KYC for their membership.

తెలంగాణ హోంశాఖలోని అన్ని విభాగాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డీజీపీ కార్యాలయంలో సోమవారం ఉదయం సీఐడీ, కోఆర్డినేషన్ ఇన్‌చార్జి ఐజీ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏసీబీ కార్యాలయంలో ఏసీబీ డైరెక్టర్ తరుణ్‌జోషి, పోలీస్ అకాడమీలో ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ మురళీధర్, జైళ్ల శాఖ, ఎక్సైజ్, ఉమెన్ సేఫ్టీవింగ్ కార్యాలయాల్లో అధికారులు , హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) మునిశేఖర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులర్పించారు. - హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పతాకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ.. చెరువులు, నాలాలు, ప్రభుత్వ, ప్రజా ఆస్తులను కాపాడడం కోసం హైడ్రాను ఏర్పాటు చేశారని, ఆ దిశగా బెటర్‌లింగ్‌రోడ్డు లోపల హైడ్రా పనిచేస్తున్నదన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేకమంది ప్రాణాలు అర్పించారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. - సిటీబ్యూరో

సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన తేనీటి విందు సందర్భంగా ప్రపంచ సుందరి సంచాత చువాంగ్ శ్రీని అభినందిస్తున్న యశోద హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ దశరథరామిరెడ్డి, డాక్టర్ సంజోగ్ మాథుర్

2 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత..

సిటీబ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్న సైబరాబాద్ పోలీసులు తాజాగా మరో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టును రట్టు చేశారు. ఈ కేసులో రూ.2కోట్ల విలువ చేసే డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఒక యువతితో పాటు ఏపీకి చెందిన ఒక కానిస్టేబుల్ సహా మొత్త ఐదుమంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.... కూకట్‌పల్లిలోని వివేకానందనగర్ కాలనీ ప్రాంతంలో ఒక ముఠా డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఐదుమంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితుల వద్ద రూ.2కోట్ల విలువ చేసే 841గ్రాముల కొకైన్, కొకైన్ మిక్చర్ డ్రగ్స్ లభించినట్లు తెలిసింది. అరెస్టు చేసిన వారిలో యువతితో పాటు ఏపీలోని తిరుపతి ప్రాంతానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కూడా ఉన్నటు సమాచారం.

మల్కాజిగిరిలో ..

డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 2.4గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను పట్టుకున్నారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి కథనం ప్రకారం...నగరానికి చెందిన ప్రేమ్‌కుమార్, శరత్‌కుమార్‌లు బెంగుళూరుకు చెందిన నితీష్‌అరుణ్‌రాజ్ వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. నగరంలో విక్రయిస్తారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు సోమవా రం మల్కాజిగిరి ప్రాంతంలో డ్రగ్స్ విక్రయించేందుకు యత్నిస్తున్న ప్రేమ్‌కుమార్, శరత్‌కుమార్‌లను అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 2.4గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న నితీశ్‌అరుణ్‌రాజ్‌పై కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

క్షయ రహిత సమాజమే ధ్యేయం

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి

సిటీబ్యూరో, జూన్ 2, (నమస్తే తెలంగాణ): క్షయ రహిత సమాజమే ధ్యేయమని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి పేర్కొన్నారు. టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'ను సోమవారం హైదరాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్‌లో ఉన్న హమాలీ బాధి టీబీ యూనిట్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో టీబీ నిర్మూలన దిశగా మేం వేగంగా పనిచేస్తున్నాం... అతి తక్కువ సమయంలో లక్షణాలను గుర్తించి, సరైన చికిత్స అందించింది ప్రాణాలు కాపాడుతున్నాం.. రెండు వారాల కన్నా ఎక్కువ దగ్గు, ఛాతిలో నొప్పి, రక్తంతో దగ్గు, బరువు తగ్గడం, రాత్రి చెమటలు, ఆకలి తగ్గడం, శ్వాసలో ఇబ్బంది, మెడలో ఉబ్బిన గ్రంథులు వంటి లక్షణాలు ఉంటే తక్షణమే వైద్య సలహా తీసుకోవాలి.. అధునాతన పరీక్షలు , నిక్-క్షయ్ మిత్రా కార్యక్రమం ద్వారా పోషకాహార మద్దతు, డోర్ టు డోర్ స్క్రీనింగ్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా టీబీ బాధితులకు నెలకు రూ.1000 అందించనున్నారు.. నిక్-క్షయ్ పోర్టల్ ద్వారా రోగుల చికిత్సను నిత్యం పర్యవేక్షించనున్నారు... ప్రజలు నిక్-క్షయ్ మిత్రలుగా చేరి టీబీ నిర్మూలనలో భాగస్వాములు కావాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. చలాదేవి, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డా.శ్రీకాంత్, డా.సాయిబాబు, డబ్ల్యూహెచ్‌ఓ కన్సల్టెంట్ డా. మహేశ్, టీబీ మెడికల్ ఆఫీసర్ డా. సరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫ్లెక్స్, ప్రింటింగ్ సమస్యలపై సదస్సు

సిటీబ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : తమిళనాడు డిజిటల్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోడ్‌లో నిర్వహించినటువంటి సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌కు తెలంగాణ రాష్ట్రం నుంచి టీఎఫ్‌పీఈఏ నుంచి ప్రాతినిధ్యం వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అన్ని దక్షిణాది రాష్ట్రాల ఫ్లెక్స్ అండ్ ప్రింటింగ్ సమస్యలపై చర్చించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పొలస శ్రీనివాస్, ఫౌండర్ మెంబర్ ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు బండ కుమార్ పాల్గొన్నారు. దక్షిణ భారతదేశ ఫ్లెక్స్ అసోసియేషన్ బలోపేతానికి ఎటువంటి సహాయ సహకారాలైన తెలంగాణ రాష్ట్ర యూనియన్ నుంచి ఎల్లప్పుడూ ఉంటుందని అధ్యక్షుడు వారికి హామీ ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రం నుంచి వారికి దక్షిణాది రాష్ట్రాలను కలుపుతూ ఒక జ్ఞాపికను బహూకరించారు.

జేఈఈ ఫలితాల్లో భాష్యం విజయకేతనం

సిటీ బ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ): జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించారని విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో భాష్యం విద్యార్థులు ఎస్. వెంకటసాయి చక్రి ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా 33వ ర్యాంకు, ఎం. శ్రీకర గణేశ్ ఆలిండియా 104వ ర్యాంకు, టి.విక్రమ్ లెవీ ఆలిండియా 146వ ర్యాంకు, డి.జస్వంత్ బాలాజీ 151వ ర్యాంకు, జి.సాయి మనోజ్ఞ 152వ ర్యాంకులు సాధించి విజయ కేతనం ఎగరేశారని ఆయన వెల్లడించారు. వీరితో పాటు వివిధ కేటగిరిల్లో భాష్యం విద్యార్థులు ఉత్తమమైన ర్యాంకులు సాధించారని తెలిపారు. విద్యార్థులను వైస్ చైర్మన్ హనుమంతరావు, ఎండీ సాకేత్ రామ్ అభినందించారు.

కుమ్మరి సంఘం రాష్ట్ర అడ్‌హక్ కమిటీ నియామకం

సిటీ బ్యూరో, జూన్ 2 (నమస్తే తెలంగాణ): కుమ్మరి సంఘం రాష్ట్ర అడ్‌హక్ కమిటీని సంఘం నాయకులు నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర కమిటీని రద్దు చేయగా వారు రాజీనామా చేశారు. దీంతో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునేవరకు అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా బాలకృష్ణ ప్రజాపతి, కో కన్వీనర్‌గా పావనీ ప్రజాపతి, కార్యవర్గ సభ్యులను నియమించారు. అదేవిధంగా ఎన్నికల అధికారులుగా వెంకన్న ప్రజాపతి, నర్సింహులు ప్రజాపతిని ఎన్నుకున్నారు.

హైడ్రా ప్రజావాణికి 23 ఫిర్యాదులు

సిటీబ్యూరో, జూన్ 2(నమస్తే తెలంగాణ): నాలాలు, చెరువుల ఆక్రమణలపై హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 23 ఫిర్యాదులు అందాయని హైడ్రా సిబ్బంది తెలిపారు. తిరుమలగిరి భూదేవినగర్‌లోని సాయిదత్తా గార్డెన్స్‌లో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ఉద్దేశించిన 225 గజాల స్థలం కబ్జా అయ్యిందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండలంలోని ఖానామెట్ గ్రామంలో 11జ20,11జ21 సర్వే నంబర్లలో గురుకుల ట్రస్ట్‌లో లేఔట్ వేశారని, ఇందులోని ప్లాట్లతో పాటు రహదారులు కూడా కబ్జాకు గురయ్యాయని తెలిపారు. బేగంపేటలోని చీకోటి గార్డెన్స్ ప్రాంతంలో నాలా కుంచించుకుపోవడంతో బృందావన్ అపార్ట్‌మెంట్‌లోకి వరదనీరు వచ్చి చేరుతోంది... వరదనీరు చేరకుండా చూడాలని అపార్ట్‌మెంట్‌వాసులు ఫిర్యాదులు చేశారు. కూకట్‌పల్లిలోని రంగధాముని చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలతోపాటు ఈ చెరువు నుంచి ఐడీఎల్ చెరువుకు వెళ్లే నాలా కూడా కబ్జా జరిగిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే ఆక్రమణలను తొలగించి వరదనీరు సాఫీగా వెళ్ళేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. హస్మత్‌పేట నాలా పికెట్ నాలాలు కుంచించుకపోవడంతో బేగంపేట పరిసరాల్లో పలు కాలనీలు వరదనీటిలో చిక్కుకుంటున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. సైదాబాద్ బాలాజీనగర్‌లో మురుగు, వద కాలువలు కబ్జాకు గురయ్యాయని బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను హైడ్రా అడిషనల్ కమిషనర్ పాపయ్య స్వీకరించి పరిశీలించారు.

కుళ్లిన కూరగాయలు...

(మొదటిపేజీ తరువాయి)

గోడౌన్ పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిచ్చాయి. ఫ్లోర్ మొత్తం మురికిగా కుళ్లిపోయిన కూరగాయల కుప్పలు దర్శనమిచ్చాయి. వినియోగదారులకు సరఫరా చేసే కూరగాయలు బూజుపట్టి ఉన్నాయి. గోడౌన్‌లో సరఫరాకు సిద్ధంగా ఉన్న పప్పు, పిండితో సహా నిత్యావసర వస్తువులు గడువుతీరిపోయి ఉన్నవి. ఎఫ్ఏడీ అధికారుల్లో తనిఖీ వెలుగు చూసిన జెప్టో బాగోతాన్ని ఓ ప్రముఖ నేషనల్ మీడియా కథనం ప్రచురించింది. నిబంధనలకు విరుద్ధంగా, కల్తీ ఆహార పదార్థాలను ప్రజలకు సరఫరా చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న జెప్టో సంస్థ లైసెన్స్‌ను ఎఫ్‌డీఏ అధికారులు సస్పెండ్ చేశారు. హైదరాబాద్ నగరంలో కూడా క్విక్ కామర్స్ సంస్థలు, యాప్‌లు సరఫరా చేస్తున్న కూరగాయలు, ఆహార పదార్థాలు నాణ్యత లోపించి ఉంటున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఆఫర్లు, తక్కువ ధరలు, తక్కువ సమయంలో ఇంటికే వస్తున్నాయని యాప్‌లను ఆశ్రయించడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు.

కుళ్లిన ఆహార పదార్థాల సరఫరా

క్విక్ కామర్స్ సంస్థ జెప్టో దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కూరగాయలు, పాలు, పండ్లు, నిత్యావసరాలను ఆన్‌లైన్‌లో సరఫరా చేస్తున్నది. ఈ సంస్థకు అన్ని నగరాల్లో గోడౌన్‌లు ఉన్నాయి. అయితే.. నిమిషాల్లోనే వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో టన్నుల కొద్ది సరకులను స్టోర్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రోజులు తరబడి నిల్వ ఉండటంతో కూరగాయలు కుళ్లిపోతున్నాయి. సరకుల నిర్ణీత గడువు తీరిపోతున్నది. అయినా వాటినే వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు మహారాష్ట్ర ఎఫ్‌డీఏ అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. ఎఫ్‌డీఏ నిబంధనలు ఏ మాత్రం పాటించడం లేదని అధికారులు తేల్చారు. గోడౌన్ పరిసరాలు కూడా మురుగుతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నట్లు అధికారులు చెప్పారు. కుళ్లిన, బూజు పట్టిన ఆహార పదార్థాలు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జెప్టో సంస్థకు అధికారులు నోటీసులు సైతం జారీ చేశారు. తమకు ఏ సంస్థను కించపరిచే ఉద్దేశం లేదని, ప్రజలకు హాని కలిగించే ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నందుకే జెప్టోపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. అన్ని జెప్టో గోడౌన్లను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ధనార్జనే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

సేకరించింది. వీటిలో 95 నమూనాలు ఆహార భద్రత, ప్రమాణాల చట్టం 2006 నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలింది. ఆహార ఉత్పత్తుల కల్తీకి పాల్పడిన సంబంధిత వ్యాపారస్తులపై అధికారులు రూ. 30.60 లక్షల జరిమానా విధించారు. అంతేకాకుండా 12 కేసులలో కల్తీ ఉత్పత్తులు మానవ వినియోగానికి సురక్షితం కాదని తేలడంతో సంబంధిత వ్యాపారస్తులపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగం ప్రైవేట్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. వీటితో పాటు పలు హాస్టళ్లలో నమూనాలను సేకరించింది. అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర, అమీర్‌పేట, ఎల్‌బీ నగర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి జోన్లలో 117 హాస్టళ్లలో తనిఖీలు చేయగా 74 హాస్టల్ యాజమానులను నోటీసులు జారీ చేశారు. 12 హాస్టళ్ల కిచెన్‌లను మూసివేశారు. 1955 చట్టం ప్రకారం రూ. 5.9 లక్షల జరిమానా విధించారు.

ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు ..!!

కోటికి పైగా జనాభా కలిగిన నగరంలో దాదాపు 14 వేల వరకు హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వంటనూనె నుంచి మొదలుకొని ఉప్పు దాకా నాణ్యమైన సరుకును వినియోగించి నిర్వాహకులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలి. మాంసాహారం వండేటప్పుడు తప్పనిసరిగా జీహెచ్ఎంసీ ధ్రువీకరించి స్టాంప్ వేసిన మాంసాన్నే వాడాలి. హోటళ్లు, హాస్టల్స్, క్యాంటీన్లు, బార్ అండ్ రెస్టారెంట్లు,చైనీస్ ఫుడ్ సెంటర్లు..ఫుడ్ వ్యాపారం ఏదైనా నిర్వాహకులు వంటగది లోపలి భాగం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి. డ్రైనేజి వసతి బాగుండాలి. వంట వండే వ్యక్తి, వడ్డించే వ్యక్తులకు సంబంధిత హోటల్ యాజమాని వైద్యుల నుంచి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి చాలా చోట్ల ఆమలు కావడం లేదు. పెద్ద హోటళ్ల నుంచి ఫుట్‌పాత్‌పై టిఫిన్ సెంటర్ల వరకు చాలావరకు నాసిరకం సరుకులు, కూరగాయాలు వాడుతున్నారు. మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు విక్రయిస్తున్నారు. మాంసం కూడా రోజులకు రోజులు డీఫ్రిజ్‌లో ఉంచి వాటిని గడువు మీరినా వండుతున్నారు. తనిఖీల్లో ఈ విషయాలు బహిర్గతం కావడం అధికారులను కూడా కొంత విస్మయపరిచింది.

ప్రీ ప్రైమరీకి 2 లక్షలు

(మొదటిపేజీ తరువాయి)

వుకు సెక్షన్ల పేర్లు పెట్టి.. అదనపు సిలబస్‌లు బోధిస్తామంటూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లక్షలపైనే దృష్టి..!

పాఠశాల అంటే చదువుల తల్లి కొలువుండే ప్రదేశంగా అందరూ భావిస్తుంటారు. భావి భారత పౌరులను సన్మార్గంలో నడిచేల తీర్చిదిద్దే వేదికలు అవి. కానీ ఇప్పుడు నగరంలోని పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. ఎంత ఫీజు ఎక్కువగా ఉంటే అంత మంచి స్కూల్‌గా నిర్వచిస్తున్న పరిస్థితులు దాపురించాయి. రామ్‌నగర్‌లోని ఓ ప్రయివేట్ స్కూల్‌లో ఎల్‌కేజీకి రూ.35వేలు ఉండగా.. బంజారాహిల్స్‌లోని ఇదే ఎల్‌కేజీకి రూ. 1.20వేలు ఉంది. ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు ఏ స్కూలైన ఏడాది చదువుకు లక్ష రూపాయలకు పైగా తల్లిదండ్రులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. కనీసం నోటీసు బోర్డుపై ఏ క్లాస్‌కు ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా తెలపకుండా వారికి నచ్చినట్టుగా ఫీజులు వాళ్లే నిర్ణయించేస్తున్నారు. గ్రేటర్‌లోని పాఠశాలల్లో ఎల్‌కేజీకి వసూలు చేస్తున్న ఫీజులు.. ఇంజినీరింగ్, మెడిసిన్, డెంటల్ కాలేజీలు ఫీజుల కన్నా అధికంగా ఉన్నాయి. ఇంజినీరింగ్‌లో గరిష్టంగా అధికంగా రూ.2.15 లక్షల ఫీజు ఉంటే.. ఓ పాఠశాలలో ప్రీ ప్రైమరీకి రూ.2.10 లక్షలు వసూలు చేస్తున్నారు. ఫీజుల కట్టడిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎలాంటి నియంత్రణ ఉండకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణేదీ?

అంతర్జాతీయ ప్రమాణాలు అని చెప్పుకుంటున్న పాఠశాలల్లో ప్రమాణాలు సాధారణ పాఠశాలల మాదిరిగానే ఉంటున్నాయని విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. హైదరాబాద్ పరిధిలో ఒకటో తరగతి నుంచి 10 వ తరగతి వరకు 773 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలున్నాయి. మరో 3,500 వరకు ప్రయివేట్ , కార్పొరేట్ పాఠశాలలున్నాయి. చాలా విద్యాసంస్థలు ఇంటర్నేషనల్ స్కూళ్ల పేరుతో రాజ్యమేలుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకున్నా దర్జాగా బోర్డులు తగిలించుకొని దందా చేస్తున్నాయి. సీఐఎస్(కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్కూల్స్) గుర్తింపు ఉన్న పాఠశాలలు మాత్రమే ఇంటర్నేషనల్ బోర్డులు తగిలించుకోవాలి. ఈ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను ఆ సంస్థ అన్ని విధాలుగా పరిశీలించి ఆమోదం తెలుపుతుంది. గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, బోధన సామగ్రిలాంటి 25 అంశాలను పరిగణలోకి తీసుక